
గోపాలపురంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు దాత కూసం రామమోహన్‌రెడ్డి


తిమ్మరాజుపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


ఖండవల్లిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్


ఖండవల్లిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జననేత వైఎస్సార్ చిరస్మరణీయుడు

- హోం మంత్రి తానేటి వనిత
- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- ఘన నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు


కొవ్వూరు మెరకవీధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న హోం మంత్రి తానేటి వనిత, నాయకులు

కొవ్వూరు: పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జననేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతిని శనివారం పట్టణంలో పలు చోట్ల నిర్వహించారు. ముందుగా క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి హోం మంత్రి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్ హయాంలో అమలు చేసిన పథకాలతో పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. మెయిన్‌రోడ్డులో, మెరకవీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, దొమ్మేరు సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్య నారాయణరాజు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షుడు సిద్దన వాసు, గౌరవ అధ్యక్షుడు నగళ్ల పాటి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా...

వాడపల్లిలో ఎంపీపీ కాకర్ల నారాయుడు ఆధ్వర్యంలో, దొమ్మేరులో సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణ, సర్పంచ్ తానేటి కుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కాపవరంలో సొసైటీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, సర్పంచ్ సుంకర పద్మిణి ఆధ్వర్యంలో, పెనకనమెట్ట సావరంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభి రామారావు ఆధ్వర్యంలో, ఐ.పంగిడిలో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తొగుమ్మి, వేములూరు, కుమారదేవం, మద్దూరు, చిడిపి, ఆరికిరేవులలో నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

చాగల్లు మండలంలో

చాగల్లు: మండలంలో బ్రాహ్మణగూడెంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్కూరి దొరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉండవల్లి శ్రీనివాసరావు, కేతనపల్లి సూర్యనారాయణ, పాన్నాడ సింహాద్రి పాల్గొన్నారు. చాగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గండ్రోతు సురేంద్రకుమార్, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎంపీటీసీలు ఎస్ అర్జునుడు, ఎస్‌కే పాషా పాల్గొన్నారు. ఊనగట్ల, కలవలపల్లి, ఎస్ ముప్పవరం, చంద్రవరం, గౌరిపల్లి, మల్లవరం, మార్కొండపాడు, దారవరంలో వైఎస్‌కు ఘన నివాళులర్పించారు.

మహానేతకు ఘన నివాళి

తాళ్లపూడి: పోచవరంలో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతిని నిర్వహించారు. పెద్దేవంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జిల్లా కార్యదర్శి తోట రామకృష్ణ, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు పాల్గొన్నారు. మలకపల్లి, వేగేశ్వరపురం, గజ్జరం, తాడిపూడి, అన్నదేవరపేట, ప్రక్కిలంక, తాళ్లపూడిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కారణజన్ముడు వైఎస్సార్

గోపాలపురం: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం గోపాలపురంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపాలపురం సొసైటీ చైర్మన్ కూసం రామమోహన్‌రెడ్డి ఆర్థిక సహాయంతో సుమారు 100మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. గోపాలపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నాయకులు ముల్లంగి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే వల్లీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లిలో..

దేవరపల్లి: దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కారణజన్ముడని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దేవరపల్లి వై జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్, రాష్ట్ర ఆయిల్‌పామ్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సర్పంచ్ కడిమి వీరకుమారి, కడలి హైమావతి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గొప్ప నేత వైఎస్సార్

నల్లజర్ల: గొప్పనేత వైఎస్సార్ అని ఎమ్మెల్యే తలారి అన్నారు. అనంతపల్లిలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వంద మంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ, అన్నదానం చేశారు. కారుమంచి రమేష్, గగ్గర శ్రీనివాస్, సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, ఎంపీటీసీ యడ్లపల్లి మార్త తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

నిడదవోలు : స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు, నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలువేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌నగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పూలమాలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముళ్ళపూడి శ్రీనివాసచైదరి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగులు వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్‌కే వజీరుద్దీన్, జిల్లా రైతు సలహా మండలి చైర్మన్ భూరుగుపల్లి సుబ్బారావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండలంలో..

ఉండ్రాజవరం: మండలంలో వేలివెన్నులో నిర్వహించిన వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణబ్రహ్మానందం, ఉండ్రాజవరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ ఎన్.సరోజ, సర్పంచ్ మెండే వెంకట్రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు, కె.సావరంలో పాలంగి సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, పాలంగిలో సర్పంచ్ బొక్క శ్రీనివాసు, మోర్తలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెరవలి మండలంలో..

పెరవలి: పెరవలిలో నిర్వహించిన వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జి శ్రీనివాస్‌నాయుడు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఖండవల్లి, పిట్టలవేమవరం, కానూరు, ముక్కామల, కానూరు అగ్రహారం, అజ్జరం, పెరవలి, అన్నవరప్పాడులో వైఎస్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ కొమ్మిశెట్టి రామంజనీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న ఆశయ సాధనకు కృషి చేద్దాం

నిడదవోలు రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆశయ సాధనకు కృషి చేద్దామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. తిమ్మరాజుపాలెం ఆర్‌బీకేలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సర్పంచ్ ముప్పిడి చంద్రశేఖర్, ఎంపీటీసీ పడాల రంగారావు తదితరులు పాల్గొన్నారు. కాటకోటేశ్వరం, తాడిమళ్ల గ్రామాల్లో పార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిమళ్లలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, సర్పంచ్ బయ్యే రాధారాణి, కాటకోటేశ్వరం, కంసాలిపాలెం, పెండ్యాల, సమిశ్రగూడెం, కోరుమామిడి, విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి గ్రామాల్లో పార్టీశ్రేణులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.


నిడదవోలులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు


వేలివెన్నులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, నాయకులు


పెద్దేవంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


అనంతపల్లిలో పేదలకు అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి, వైఎస్సార్ సీపీ నాయకులు

క్లుప్తంగా

విద్యార్థులు పరిశుభ్రతపై దృష్టి సారించాలి

గోపాలపురం: విద్యార్థి దశ నుంచి పరిశుభ్రతపై చిన్నారులు దృష్టి సారించాలని హెచ్‌ఎం కూసం ఈశ్వరి అన్నారు. గోపాలపురం ఉప్పరగూడెం ఎంపీయూపీ పాఠశాలలో శనివారం స్వచ్ఛత పక్వాడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కల్పించారు. ఆశవర్కర్లు, సీఆర్పీ కె నాగరాజు, గంజి మౌనిక ఉన్నారు.

7 నుంచి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

నిడదవోలు రూరల్: పాఠశాల స్థాయిలో స్కూల్ గేమ్స్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈఓ-2 పి.గురుమూర్తి సూచించారు. మండలంలోని సమిశ్రగూడెం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ-1 కేఎస్‌వీ గణేష్ అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలపై వ్యాయామోపాధ్యాయులకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ ఈనెల 7,8,11 తేదీల్లో స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 7న వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, 8న కబడ్డీ, బ్యాడ్మింటన్, యోగా, 11న అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. పీడీ ఎన్‌టీ రామారావు, పీఈటీలు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే వైద్యసేవలు

చాగల్లు: ప్రతి ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందిస్తున్నామని బ్రాహ్మణగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు కె నిషిత తెలిపారు. శనివారం బ్రాహ్మణగూడెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. 129 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 104 వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీ పైడి రేవతి, ఎంపీహెచ్‌ఎ ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

సీ ఫుడ్ ఫెస్టివల్‌ను సద్వినియోగించుకోవాలి


సీ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, అధికారులు

నిడదవోలు : ఏపీలో మత్స్య సంపద వినియోగాన్ని పెంచేందుకు, అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృతపరచాలనే లక్ష్యంతో రాజమహేంద్రవరంలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న సీ ఫుడ్ ఫెస్టివల్‌ను సద్వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన సీ ఫుడ్స్ ఫెస్టివల్ సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని మంజీరా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 8,9, 10 తేదీల్లో సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో రూ. 699 రుసుము చెల్లించి అపరిమితమైన సీ ఫుడ్ బకెట్‌ను పొందవచ్చని తెలిపారు. రొయ్య, పీత, చేప వంటి ఇతర సముద్రపు రుచికరమైన వంటకాలు రూ. 99 ధరకు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ నిడదవోలు ఇన్‌స్పెక్టర్ దేవానందం, మత్స్యశాఖ సచివాలయ కార్యదర్శులు శిరీష, రవి పాల్గొన్నారు.

డిజిటల్ విద్యాబోధనతో సత్ఫలితాలు


ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో ఐఎఫ్‌పీ బోర్డు ద్వారా విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

ఉండ్రాజవరం: పాఠశాలలకు ప్రభుత్వం సమకూర్చిన డిజిటల్ తెరలపై పాఠాలు బోధించడం వల్ల విద్యార్థులు సులభంగా అవగాహన చేసుకోవడంతో సత్ఫలితాలు వస్తున్నాయని ఆంగ్ల ఉపాధ్యాయుడు కోట రామ్‌ప్రసాద్ తెలిపారు. ఉండ్రాజవరం ఉన్నత పాఠశాల ప్లస్‌లో శనివారం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు (ఐఎఫ్‌పీ బోర్డు)ను ఉపయోగించి 7 తరగతి విద్యార్థులకు ఆంగ్ల విద్యా బోధన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు డిజిటల్ తెరపై పాఠాలు బోధిస్తున్నట్లు తెలిపారు. అన్ని సబ్జెక్టుల బోధనకు ఐఎఫ్‌పీ బోర్డులు ఉపయోగిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశం

నిడదవోలు : ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నిడదవోలు శాఖ సర్వసభ్య సమావేశాన్ని శనివారం అధ్యక్షుడు బలగం అప్పారావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రతి నెల సమావేశాలకు సభ్యులందరూ తప్పక హాజరుకావాలని, సమస్యలను సంఘ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన వివిధ జీవోలతో లభించే ప్రయోజనాలను వివరించారు. సమావేశంలో బొజ్జ పాపారావు, ఎస్ఎం షరీఫ్, పార్థ సారథి, నరసింహమూర్తి, హాజీ పాల్గొన్నారు.

రోగులకు ఆయుర్వేద మందుల పంపిణీ


ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిడదవోలు : స్థానిక రోటరీ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో రోటేరియన్ ఉప్పులూరి వీరభద్రరావు ఆర్థిక సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, డాక్టర్ కొల్లిపర శ్రీవిద్య, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ళ రాంబాబు, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ చిక్కాల రాజా,గోపిరెడ్డి శ్రీనివాస్, కొల్లేపర వెంకటరత్న కుమార్, యాసరపు రామకృష్ణ, పొన్నా కృష్ణబాబు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం


సమిశ్రగూడెంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నిడదవోలు రూరల్: పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ సీడీపీఓ పి.పద్మావతి సూచించారు. మండలంలోని సమిశ్రగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల (సంపూర్ణ పోషణ) వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలతో పాటు ఐదేళ్లలోపు చిన్నారులకు సైతం సంపూర్ణ పోషకాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ పి.నళిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.